జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక


చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 18-08-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 429 పేజీలు: 4 వెల : రూ.7



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రోటరీ గవర్నర్ గుడ్ విల్ విజిట్

**ఇచ్ఛాపురం, ఆగస్టు 17(వార్త):** రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి స్థానిక రోటరీ క్లబ్‌ను సందర్శించారు. జూనియర్ సివిల్ జడ్జి పరీక్షకుమార్, సీఐ ఎం.చిన్నంనాయుడు, డాక్టర్ మోహన్ రావులను సన్మానించారు. డాక్టర్ శేషు యాదవ్, కాళ్ళ జయదేవ్, బోయిన శ్రావణ్ సభ్యత్వం తీసుకున్నారు. బాబీ, సారధి, రాజేశ్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో త్రినాధ్ రెడ్డి, జోహార్ ఖాన్, కృష్ణమూర్తి రెడ్డి, వీకే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అప్రమత్తంగా ఉండాలి



**-జిల్లా యంత్రాంగానికి మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం**

**-వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచన**

**-జిల్లా పరిస్థితులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో ఫోన్లో మాట్లాడి తెలుసుకున్న మంత్రి**

**శ్రీకాకుళం, ఆగస్టు 17(వార్త):** జిల్లాలో విస్తరంగా వర్షాలు కురుస్తున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. వైద్య,రెవెన్యూ, పోలీసు శాఖలతో విద్యుత్తు ఇతర ముఖ్య శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రధానంగా వాతావరణ పరిస్థితులు అనుకూలం గా ఉన్నందున సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. ఎక్కడ కూడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం, అవసరమున్న చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అవసరమైతే తప్ప ప్రజలకు బయటకు రాకుండా ఉండాలని కోరారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం పిడుగులు పడే అవకాశం ఉన్నందున అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు.జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంచామని,అత్యవసరమైన వారు సంప్రదించాలని కోరారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడుతూ క్షేత్ర స్థాయి సమాచారం అడిగి తెలుసుకున్నారు.

## భారీ వర్షాలపై యంత్రాంగం సిద్ధం

**-జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్**



**శ్రీకాకుళం, ఆగస్టు 17(వార్త):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ, అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటించింది. పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతం మీద అల్పపీడనం కొనసాగుతుండగా, ఇది మరింత బలపడి వాయుగుండంగా మారి ఆగస్టు 19 మధ్యాహ్నం దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. జిల్లాలో భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం మొత్తం అలర్ట్‌లోకి వెళ్లింది. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అవుట్‌స్టేషన్ సెలవులు మంజూరు చేయబోమని ఆయన స్పష్టం చేశారు. మండల స్థాయి, డివిజనల్ స్థాయి కంట్రోల్ రూములు తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సూచనల మేరకు సాగునీటి చెరువుల నీటి మట్టాలను పర్యవేక్షించాలి, నదులు-కాలువల గట్లను బలోపేతం చేయాలి. నిత్యావసర వస్తువులను నిల్వ ఉంచి, పునరావాస కేంద్రాలను శుభ్రపరిచి రెవెన్యూ శాఖకు అప్పగించాలి. రహదారులపై పడిన చెట్ల తొలగింపుకు ఆర్అండ్‌బీ శాఖ సిద్ధంగా ఉండాలి. తక్కువ ఎత్తులో ఉన్న రహదారులు, వంతెన పైనుంచి వరద నీరు ప్రవహించే కాజ్‌వేలు మూసివేయాలని రెవెన్యూ, పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు. వైద్య సరఫరాలు సమృద్ధిగా ఉండాలని, గర్భిణుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేయాలని కూడా ఆయన అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. “ప్రాణ-ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలి” అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. జిల్లాలో భారీ వర్ష సూచన కారణంగా కలెక్టర్ కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08942 240557.

# రక్తదాతలే చిరంజీవులు

**- సమాజసేవలో మెగాస్టార్ అభిమానులు భేష్**

**- ఎమ్మెల్యే గొండు శంకర్**

**-126 మందితో మెగా రక్తదాన శిబిరం**



**శ్రీకాకుళం, ఆగస్టు 17(వార్త):** రక్తదాతలే ప్రాణదాతలు ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే గొండు శంకర్ కోరారు. ప్రముఖ సినీనటుడు చిరంజీవి 70వ జన్మదినం సందర్భంగా. అఖిల భారత చిరంజీవి యువత పిలుపు మేరకు నిర్వహిస్తున్న మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీకాకుళంలోని శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంక్ రక్తనిధి సహకారంతో టౌన్ హాల్ రోడ్లో గల శ్రీ ఫంక్షన్ హాల్లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ఆధ్వర్యంలో జిల్లాలోని మెగా ఫ్యామిలీ అభిమానులంతా కలిసి ఈ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ చిరంజీవి స్ఫూర్తితో మరిన్ని రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదని మరింత ఉత్సాహంగా జీవించవచ్చున్నారు. రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లాలో పెద్ద ఎత్తున రక్తం కొరత ఉందని రక్తనిధి నిర్వాహకులు చెబుతున్నారని ఈ నేపథ్యంలో యువజనులు,మహిళలు అన్ని వర్గాల వారు ముందుకురావాలన్నారు. చిరంజీవి అభిమానులు ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తుండడం అభినందనీయమన్నారు. రక్తదానం చేసిన ప్రతిఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. జిల్లాస్థాయి మెగా డాన్స్ పోటీలను కూడా ఆయన ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు పతకాలు, సర్టిఫికెట్లను అందజేశారు. తైక్వాండో శ్రీను మాట్లాడుతూ చిరంజీవి అభిమాన సంఘం అనేక సేవా కార్యక్రమాలు చేపడతున్నాయన్నారు. ప్రముఖ సంఘ సేవకుడు గురుగుపల్లి లోకనాథం మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి ఇచ్చిన స్ఫూర్తితో విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాన, సేవా కార్యక్రమాలు చేస్తున్న మెగా అభిమానులను, మెగా డాన్స్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విజేతలను ఎమ్మెల్యే శంకర్ సన్మానించారు. కార్యక్రమంలో శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ మణికంఠ, న్యూట్రిషన్ కోచ్ నాగరాజు, చిరంజీవి యువత ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి వైశ్యరాజు మోహన్, మెగా ఫ్యామిలీ లీడర్స్ తైక్వాండో నవీన్, జోగిపాటి వంశీ, పెట్యల చంటి, సీర రాజు, గొర్లె కిరణ్, అబ్బాస్, కిరణ్ రెడ్డి, విజయ్, కెల్ల గిరి, సంతు, విజయ్, మణికంఠ, గణేష్, తేజ, అవినాష్, అఖిల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బుడ్డేపుపేటలో కృష్ణాష్టమి వేడుకలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 17(వార్త):** మండపల్లి పంచాయతీ బుడ్డేపుపేటలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కృష్ణుని ఊయలలో వేసి పూజలు జరిపారు. కోలాటం అలరించింది. శ్రీకృష్ణుడు గోపికలు వేష ధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 19, 20 తేదీల్లో జోనల్ స్థాయి క్రీడా పోటీలు

**శ్రీకాకుళం, ఆగస్టు 17(వార్త):** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి క్రీడా పోటీలు పూర్తయ్యాయని, ఆగస్టు 19, 20 తేదీలలో విశాఖపట్నంలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కె.శ్రీధర్‌రావు తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి ఇప్పటికే సమాచారం అందించామని, వారందరూ శ్రీకాకుళం కోడి రామమూర్తి మున్సిపల్ స్టేడియంలో 19వ తేదీ ఉదయం 5 గంటలకు హాజరుకావాలని ఆయన సూచించారు. ఆర్చరీ, అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, వాలీబాల్ విభాగాలలో బాలురు, బాలికల జట్లు ఎంపిక చేయబడ్డాయన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రతినిధులుగా ఈ జట్లు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తాయన్నారు. మరిన్ని వివరాలకు ట్రైనింగ్ ఇన్‌చార్జ్ టి.ఉపేంద్రను 9885096734 నెంబర్లో సంప్రదించాలని ఆయన కోరారు.

## అలరించిన కచేరీ

**ఇచ్ఛాపురం, ఆగస్టు 17(వార్త):** స్వేచ్ఛవతి ఆలయంలో సరస్వతి సంగీత విద్యాలయం (తేలుకుంచి) విద్యార్థులతో సింహసంక్రమణం సందర్భంగా గాత్ర కచేరి నిర్వహించారు. గురువులు ఎంజె శర్మ, శిష్యులు ఆశీ కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో ఈ కచేరి ఆకట్టుకుంది.



# ఎర్రన్న విద్యాసంకల్పం స్క్రీనింగ్ టెస్ట్‌కి విశేష స్పందన

**శ్రీకాకుళం, ఆగస్టు 17(వార్త):** కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఆర్ఆర్‌బి గ్రూప్-డి ఉచిత కోచింగ్ కార్యక్రమం కోసం ఎర్రన్న విద్యాసంకల్పంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా శ్రీకాకుళం, పలాస, టెక్కలి కేంద్రాల్లో స్క్రీనింగ్ టెస్ట్ ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షకు సుమారు 500 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. ప్రతిభ కనబరిచిన మొదటి 50 మందిని ఎంపిక చేసి, వారికి ఆగస్టు 24వ తేదీ నుండి 60 రోజుల పాటు ఉచిత క్రాష్ కోర్స్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ తరగతులు లిశ్రీకాకుళం పాత ఎంపీ ఆఫీస్ (భవాని నిలయం -కోడి రామమూర్తి స్టేడియం పక్కన)లో జరగనున్నాయి. పలాసలోని పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఏపీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబు రావు మాట్లాడుతూ %“ఈ అవకాశాన్ని యువత పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి. రాబోయే పోటీపరీక్షల్లో విజయాలు సాధించాలి” అని సూచించారు. ఈ పరీక్ష విజయవంతం కావడానికి సహకరించిన శ్రీకాకుళం, విద్యాధరి కళాశాల యాజమాన్య ప్రతినిధి విద్యావేత్త జామి, భీమశంకరరావు, మదర్‌తెరిస్సా పాఠశాల పలాస, విశ్వ జ్యోతి జూనియర్ కాలేజ్ యాజమాన్యం, తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ ప్రతినిధులకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## కోఆప్షన్ మెంబర్‌కు మున్సిపల్ చైర్మన్ పరామర్శ

**పలాస, ఆగస్టు 17(వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ సుజాత థ్యాడి అనారోగ్యం కారణంగా హార్ట్ లో స్టంట్ వేసి నందున పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ఆదివారం పరామర్శించారు. ఆరోగ్యపరిస్థితి ఎలా ఉందని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు ఆమె ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈయనతో పాటు కౌన్సిలర్ సమర సోమేషు, ఎంపీటీసీ మద్దు రాంప్రసాద్, సీనియర్ వైసీపీ నాయకులు గొర్ల వేణు, డి నాగభూషణం ఆమె ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.






## మొక్కలు నాటిన యువకులు

**ఇచ్ఛాపురం, ఆగస్టు 17(వార్త):** మేరా యువ భారత్, నెహ్రు యువ కేంద్ర శ్రీకాకుళం, హంగర్ బెహరా ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ చెట్టు నాటాలి కోరుతూ మొక్కలను యువకులు నాటారు. ఈదుపురం గ్రామ, బెహరా వీధి మత్స్యకారులు యువకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిషరీస్ సొసైటీ ప్రెసిడెంట్ రామచంద్ర బెహరా, పాల్, యంగిచ్, కౌగిశ్వర్, బసుదేవ్, రవీంద్ర, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పింఛన్లు పునరుద్ధరించాలి



**కొత్తూరు, ఆగస్టు 17 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వికలాంగులకు అందిస్తున్న పింఛన్లను పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. కొత్తూరులో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనర్హుల పేరుతో అర్హులైన వికలాంగుల పింఛనులను రద్దు చేయడం అన్యాయమన్నారు. పింఛన్ ఆధారంగా జీవిస్తున్న వికలాంగ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. ఆధారాలు, ఉపాధి లేని ఈ బాధితుల పింఛన్లు వెంటనే పునరుద్ధరించి న్యాయం చేయాలని కోరారు. మండలంలోని 43 పంచాయతీలు, 27 సచివాలయాల పరిధిలో సుమారు 400కి పైగా పింఛన్లు రద్దు చేయడానికి అధికారులు జాబితా సిద్ధం చేసినట్లు సమాచారం ఉందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం అనర్హుల పేరుతో అర్హులైన వికలాంగుల పింఛన్లను నిలిపివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేకుంటే భవిష్యత్తులో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో బాధిత వికలాంగులు కె.రమేష్, వై.కొండలరావు, డి.గణపతి, శాంత, రమణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

**శ్రీకాకుళం, ఆగస్టు 17(వార్త):** ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ద్రవ జీవామృతం తయారీపై శిక్షణ

**కొత్తూరు, ఆగస్టు 17 (వార్త):** కొత్తూరులో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ పూజారి సత్యనారాయణ ఆదేశాల మేరకు సూర్యనారాయణ, మెంటార్ రమణమ్మ ఆధ్వర్యంలో ద్రవ జీవామృతం తయారీపై ఆదివారం రైతులకు అవగాహన కల్పించారు. ఫార్మర్ సైంటిస్టు సుభాషిణి ఏటీఎం మోడల్లో 400 లీటర్ల క్వాలిటీ ద్రవ జీవామృతం తయారు చేయించారు. రైతులకు ద్రవ జీవామృతం తయారీ విధానం, ఉపయోగాలు, వాడకం గురించి వివరించారు. నీరు-200 లీటర్లు, పప్పుదినుసులు పిండి-4 కేజీలు, బెల్లం -4 కేజీలు, ఆవు పేడ-10 కేజీలు, ఆవు మూత్రం-10 లీటర్లు, పుట్టమట్టి -1 కిలో చెప్పున ఈ పదార్థాలను వేరువేరుగా ద్రవరూపంలో కలిపి 200 లీటర్ల నీటిలో మిక్స్ చేసి డ్రమ్ములో వేసి, గోనె సంచి కప్పి నీడలో 5 రోజులు మురగనివ్వాలి. ప్రతిరోజూ రెండు సార్లు సవ్యదిశలో కలిపి ఆరు రోజులకి సిద్ధం చేయాలని రైతులకు తెలిపారు. ఇలా చేయడంతో భూమిలో సూక్ష్మజీవుల పెరుగుదల,పంటల ఆరోగ్యకరమైన పెరుగుదల, మంచి దిగుబడి సాధన ప్రతి పంటకాలంలో కనీసం నాలుగు సార్లు ద్రవ జీవామృతం వాడితే అత్యుత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి చిన్నమ్మి, రైతులు పాల్గొన్నారు.



# సీఎం, డిప్యూటీ సీఎంలకు పాలాభిషేకం

### -ఉచిత విద్యుత్‌పై నాయి బ్రాహ్మణుల హర్షం



**వీరఘట్టం, ఆగస్టు 17(వార్త):** కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు అన్ని విధాల ఆదుకుంటుందని, ఇందుకు ఉదాహరణే సెలూన్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ను అందజేస్తుందని ప్రకటించిన తరుణంలో ఆదివారం వీరఘట్టంలోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణుల అరకు పార్లమెంటరీ సాధికారిక సమితి కన్వీనర్ దల్లవలస శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నాయి బ్రాహ్మణులకు చెందిన సెలూన్ షాపులకు 200 యూనిట్లు కరెంటు ను ఉచితంగా ఇచ్చేందుకు సి.యం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి నేతల సమక్షంలో నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్రం లో న్యాయ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదని అయితే కూటమి ప్రభుత్వం హయాంలో నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక స్థానాన్ని కల్పించిందని ఆయన అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం వంటి పుణ్యక్షేత్రంలో టీటీడీ బోర్డులో సభ్యునిగా నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించడం ఎంతైనా అరుదైన విషయం అని, ఇది కూటమి ప్రభుత్వానికే సాద్యమని ఆయన గుర్తుచేసారు. అలాగే దేవాలయాల్లో క్షౌరవృత్తి లో పనిచేస్తున్న వారికి 25 వేల రూపాయలు వేతనాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టడం ఎంతైనా హర్షనీయమని ఆయన కొనియాడారు. నాయి బ్రాహ్మణులకు ఎల్లవేళలా అండగా నిలబడిన కూటమి నేతలకు, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, టీటీడీ పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివంకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సెక్రటరీ పొన్నాపు రవి కుమార్, వంతరాపు గజపతిరావు, తొత్తరపూడి మహేష్, తొత్తరపూడి వెంకటరమణ, పొన్నాపు మజ్జిశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జయకృష్ణకు ఘన సత్కారం



**వీరఘట్టం, ఆగస్టు 17(వార్త):** పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణకు ఆదివారం వీరఘట్టంలోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో నాయి బ్రాహ్మణుల సంఘం ఘనంగా సన్మానించారు. నాయి బ్రాహ్మణుల అరకు పార్లమెంటరీ సాధికారిక సమితి కన్వీనర్ దల్లవలస శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నాయి బ్రాహ్మణులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని, తమను అన్ని విధాల ఆర్థికంగా ఆదుకుంటుందని వారు కొనియాడుతూ ఎమ్మెల్యేను దుశ్శాలువాతో సత్కరించి, మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయకృష్ణ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని, అంతేకాకుండా తాను కూడా అన్ని విధాల ఆదుకుంటానన్నారు. నాయి బ్రాహ్మణుల సౌకర్యార్థం ప్రభుత్వం అందజేసే ప్రతి పథకాన్ని ప్రజలకు వివరించాలని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం కాదని, అభివృద్ధే పరమావధిగా ముందుకు సాగే ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు. నాయి బ్రాహ్మణులు అంతా కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్, టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, చింత ఉమామహేశ్వరరావు, గొర్లె గౌరునాయుడు, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం కార్యదర్శి పొన్నాపు రవికుమార్, వంతరాపు గజపతిరావు, మహేష్, వెంకటరమణ, మజ్జేశ్వరరావు పాల్గొన్నారు.

# కుండపోత వర్షం .. రైతులకు ఊరట

### - వరి నాట్లు వేసేందుకు ఆరాటం



**పలాస, ఆగస్టు 17(వార్త):** పలాసలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో పలాస రహదారులన్నీ జలమయమయ్యాయి. రైతులు ఉబాలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. శనివారం రాత్రి నుంచి వర్షం కురుస్తుండడంతో పలాస మున్సిపాలిటీ పరిస్థితి దారుణంగా తయారైందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారులన్నీ జలమయంతో పట్టణ వాసులకు తీవ్ర ఇబ్బందులు తప్పలేదు. కాలువల పరిస్థితి దారుణంగా ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. సోమవారం మరో అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం శాఖ హెచ్చరించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బంగాళాఖాతంలో ఈ నెల 18, 23 తేదీల్లో అల్పపీడనాలు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వీటి ప్రభావంతో రాగల మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయి.

ౖతులు మాత్రం వరి నాటు వేసేందుకు సిద్ధపడుతున్నారు. రైతులు ఆగస్టు చివరి నాటికి ఉభాలు వేసేందుకు కాలం మించిపోతున్న సమయంలో వర్షాలు కురవడంతో రైతులు మాత్రం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546